# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- మండల స్థాయి అధికారులతో సమీక్ష



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

ఇబ్రహీంపట్నం, జూన్ 24: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆయన మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులను మండలంలో అభివృద్ధి పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశించారు. వైద్యులు గ్రామాల్లో ఎప్పటికప్పుడు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న చెట్లను నరికివేస్తున్నారని, పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలను సంరక్షించడంతో పాటు కొత్త మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వారం రోజుల పాటు డ్రైడే నిర్వహించాలని, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎర్రాపూర్, తిమ్మాపూర్ గ్రామాలకు 33/11 కేవీ సబ్‌స్టేషన్లు మంజూరైనట్లు తెలిపారు. లబ్ధిదారులందరికీ మూడు నెలల బియ్యం వచ్చేలా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. కోజన్‌కొత్తూర్-వేములకుర్తి గ్రామాల మధ్య అటవీశాఖ అడ్డంకితో ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో మాట్లాడి చేపట్టాలని సూచించారు. గతంలో భారీ వరదలకు తెగిపోయిన చెరువులు, కట్టలకు మరమ్మతులు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు ఎమ్మెల్యేను ఎంపీడీవో చంద్రశేఖర్ పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరప్రసాద్, ట్రాన్స్‌కో డీఈ మనోహర్, డీఈలు ఆనంద్, దేవానందం, మండల వ్యవసాయాధికారి రాజ్‌కుమార్, మండల వైద్యాధికారి అనిల్‌కుమార్, విద్యాధికారి మధు, ఏఈలు ప్రశాంత్, సతీశ్, అభినవ్, మల్లేశ్, సాజీత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రతిభ, ఏపీఎం శంకర్, ఏపీవో కొమురయ్య, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


జగిత్యాలటౌన్: పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న సీఐ కరుణాకర్

జగిత్యాల టౌన్, జూన్ 24: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్ సూచించారు. పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, విద్యార్థులు గంజాయి, సిగరెట్లు, ఆల్కహాల్ వంటి పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన, మౌలిక సదుపాయాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశ్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు సూర్యప్రకాశ్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బోయినిపెల్లి ఆనందరావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సాకేత్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మపురి/కోరుట్ల/కొడిమ్యాల/వెల్గటూర్, జూన్ 24: కోరుట్ల పట్టణంలోని కేరళ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో 'డ్రగ్స్‌కు నో చెప్పండి' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఐ రాంచంద్రంగౌడ్ హాజరై మాట్లాడుతూ, విద్యార్థులకు మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలు, డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎస్ఐ మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ అబ్దుల్ బారీ, ప్రిన్సిపాల్ సెలీనా బారీ, చైర్మన్ హాదీ, ఏఎస్ఐ సత్తయ్య పాల్గొన్నారు. అలాగే, కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల నివారణపై ముద్రించిన పోస్టర్‌ను మల్యాల సీఐ రవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణు, ఎస్ఐ సందీప్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, ధర్మపురి మండలం ఆరెపెల్లి, వెల్గటూర్ జడ్పీ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన అవగాహన సదస్సులకు ముఖ్య అతిథిగా సీఐ రాంనర్సింహారెడ్డి హాజరై మాట్లాడారు. ఆయా పాఠశాలల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఎస్ఐ ఉదయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నందగిరి గ్రామ పంచాయతీలో విచారణ

- 'నమస్తే' కథనానికి స్పందన


వాటర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎంపీవో మహేందర్

పెగడపల్లి, జూన్ 24: పెగడపల్లి మండలం నందగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఎంపీవో మహేందర్ విచారణ చేపట్టారు. నందగిరి జీపీలో 'తాగునీటి దందా' శీర్షికన సోమవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జిల్లా పంచాయతీ అధికారి మదన్‌మోహన్ ఆదేశాల మేరకు ఎంపీవో మహేందర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను పరిశీలించారు. వాటర్ ప్లాంట్ ద్వారా గ్రామ పంచాయతీకి ఎంత ఆదాయం వస్తున్నది, విద్యుత్ బిల్లు ఎవరు చెల్లిస్తున్నారు అనే కోణంలో విచారణ జరిపారు. వీటికి సంబంధించిన అన్ని బిల్లులతో పాటు వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి గ్రామ పంచాయతీలో చేసిన తీర్మానం రికార్డులు తనకు రెండు రోజుల్లో అందజేయాలని కార్యదర్శి మధును ఆదేశించారు.

## చేపల మార్కెట్‌లో పారిశుధ్య పనులు

- 'నమస్తే' కథనానికి స్పందన


మురుగు కాలువను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లిన మున్సిపల్ సిబ్బంది

కోరుట్ల, జూన్ 24: పట్టణంలోని గోదాం రోడ్డులో గల 'చేపల మార్కెట్‌లో పడకేసిన పారిశుధ్యం' పేరిట సోమవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. మంగళవారం చేపల మార్కెట్ పరిసరాలను శుభ్రం చేయించారు. మురుగు కాలువలో పేరుకుపోయిన చేపల వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. మురుగు కాలువలో చేపల వ్యర్థాలు వేయకుండా అడ్డుగా కంచె ఏర్పాటు చేశారు. దీంతో మార్కెట్ పరిసరాల్లో కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే పరామర్శ

ఇబ్రహీంపట్నం/కోరుట్ల రూరల్, జూన్ 24: ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అలిశెట్టి మోహన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి దవాఖానలో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే, కోరుట్ల పట్టణ పరిధిలోని ఏకీన్‌పూర్‌కు చెందిన గోరుమంతుల నారాయణ అనారోగ్యానికి గురికాగా, వైద్యుల సలహా మేరకు కాలు తొలగించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పరామర్శించి, రూ.5 వేల నగదు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ కోరుట్ల మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కాశీరెడ్డి మోహన్‌రెడ్డి, నాయకులు జగన్‌రావు, కంటం రమేశ్, జేడీ సుమన్, రెబ్బటి రాజేందర్, విక్రమ్‌రెడ్డి, రెబ్బటి సాగర్, పుద్కం నర్సారెడ్డి, అరిగంటి సాగర్ తదితరులున్నారు.

## రైతు నేస్తం కార్యక్రమం

ఇబ్రహీంపట్నం/జగిత్యాల రూరల్, జూన్ 24: జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట, ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ, గోదూర్ గ్రామాల్లో గల రైతు వేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంబారిపేటలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, వర్షకొండ, గోదూర్‌లో రైతులు, వ్యవసాయాధికారులు పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖా-ముఖి కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయాధికారులు రాజ్‌కుమార్, వినీల, తిరుపతి నాయక్, నోడల్ అధికారి రాజ్‌కుమార్, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీవో వాసవి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బోర్గం రాజు, ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఏఈవోలు వినోద్, సాగర్, సాయికృప, రవళిక, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకట్, రైతు సంఘం నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణ తొలగింపు

మెట్‌పల్లిటౌన్, జూన్ 24: మెట్‌పల్లి పట్టణంలో రోడ్డు ఆక్రమించి నిర్మించిన ర్యాంపును మున్సిపల్ అధికారులు మంగళవారం తొలగించారు. 4వ వార్డులో నరేందర్‌గౌడ్ అనే వ్యక్తి రోడ్డు ఆక్రమించి ర్యాంపు నిర్మాణం చేపట్టారని పేర్కొంటూ ఏ వేణుగోపాల్ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు పోలీసు బందోబస్తు మధ్య అక్రమంగా చేపట్టిన ర్యాంపు నిర్మాణాన్ని ఎక్స్‌కవేటర్ సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టీపీఎస్ అశోక్, టీపీబీవోలు రాజేశ్, యమున, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వైద్యపరీక్షలు

కథలాపూర్, జూన్ 24: తాండ్ర్యాల, గంబీర్‌పూర్, పోతారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో మంగళవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే కోరుట్ల క్లస్టర్ వైద్యాధికారి సురేంద్ర, హెచ్ఎంలు సుధాకర్‌రెడ్డి, స్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి

జగిత్యాల, జూన్ 24: ఇంటర్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరుతూ మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాలలోని డీఐఈవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సంఘం నాయకులు రాంచంద్ర, సంజయ్, కార్తీక్, విఘ్నేష్, శ్రీశాంత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

కథలాపూర్, జూన్ 24: కథలాపూర్ మండలం చింతకుంటలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 300 మంది విద్యార్థులకు వేములవాడకు చెందిన ఆద్యగోలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. స్కూల్ బ్యాగులు అందించిన ఆద్యగోలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గోలి మోహన్‌కు ఉపాధ్యాయులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు గోలి దేవయ్య, మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, మాజీ సర్పంచులు పోకతోట రాజేశ్వరి, రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రవి, సుధాకర్, రాజు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

కథలాపూర్, జూన్ 24: కథలాపూర్ మోడల్ స్కూల్‌లో పీజీటీ ఇంగ్లిష్ పోస్టు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ అనిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లో పీజీ, బీఎడ్ పూర్తయి టెట్ క్వాలిఫై అయిన వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 25వ తేదీ సాయంత్రంలోగా మోడల్ స్కూల్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 26న డెమో క్లాస్ నిర్వహిస్తామని తెలిపారు.

మెట్‌పల్లి రూరల్, జూన్ 24: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాలలో 6, 7, 8వ తరగతుల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ సీట్లను భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ మాధవీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు పెద్దాపూర్ గురుకులంలో జూలై 2న ఉదయం 11 నుంచి 12 గంటల వరకు రాత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

## బీమా చెక్కు అందజేత

మెట్‌పల్లి, జూన్ 24: మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన గాయత్రీ బ్యాంక్ ఖాతాదారు కల్లెడ నర్సయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. గాయత్రీ నిర్భయ సేవింగ్ కింద మంజూరైన బీమా చెక్కును మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల చేతుల మీదుగా పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కేశ శివకుమార్, ఫీల్డ్ ఆఫీసర్ మధు, అరుణ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED

CHANGE OF NAME
I, KAVITA KHINCHI W/o.KISHAN LAL NAVRIYA R/o.Q.No.D-7/25, PTS, NTPC Jyothinagar, Ramagundam mandal, Peddapalli district, TG. I have changed my name from KAVITA NAVRIYA to KAVITA KHINCHI.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

## విద్యార్థులకు నైపుణ్య శిక్షణ తరగతులు

జగిత్యాల, జూన్ 24: పట్టణంలోని ఎన్ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు టాస్క్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు అనుగుణంగా మంగళవారం నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ డిస్ట్రిక్ట్ రిలేషన్ షిప్ మేనేజర్ ఐలనేని గంగాప్రసాద్, కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేశ్, ప్రిన్సిపాల్ గోపు మునీందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల, జూన్ 24: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రజిత కోరారు. ఈ మేరకు జగిత్యాలలోని కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమాధికారి నరేశ్‌కు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం రజిత మాట్లాడుతూ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 9న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని అంగన్‌వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కో-కన్వీనర్ కోమటి చంద్రశేఖర్, అంగన్‌వాడీల సంఘం సభ్యులు స్వప్న, సరిత, మణెమ్మ, మంజుల, కే మణెమ్మ, శారద, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను పరిష్కరించాలి

జగిత్యాల, జూన్ 24: భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15వ తేదీలోగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణారావు ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మంగళవారం ఆయన ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అలాగే, వీడియో కాన్ఫరెన్స్‌కు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూభారతి దరఖాస్తుల పరిష్కారం, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎస్ కే రామకృష్ణారావు మాట్లాడుతూ, 2 లక్షల 30వేలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, భారీ వర్షాలు పడక ముందే ఇండ్లు బేస్‌మెంట్ వరకు నిర్మించుకునేలా చూడాలని సూచించారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్‌పై సమావేశాలు నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత, డీఆర్డీవో రఘువరన్, డీఎఫ్‌వో రవిప్రసాద్, డీఏవో భాస్కర్, హౌసింగ్ అధికారి ప్రసాద్, డీపీవో మదన్మోహన్, డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్, హార్టికల్చర్ అధికారి శ్యాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక యాత్రలతో విజ్ఞానం పెంపొందుతుంది


మేడిపల్లి, జూన్ 24: వైజ్ఞానిక యాత్రలతో విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుందని విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము మార్గదర్శకత్వంలో మేడిపల్లి మండలం వల్లంపల్లికి చెందిన మన ఊరు ఫౌండేషన్ అధ్యక్షుడు వెల్మ నవీన్‌రెడ్డి సౌజన్యంతో మేడిపల్లి, భీమారం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పది, 9వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన మొదటి నలుగురు విద్యార్థులను మంగళవారం హైదరాబాద్‌లోని ఇస్రో ఎన్ఆర్ఎస్‌సీ (నేషనల్ రీమోట్ సెన్సింగ్ సెంటర్), ములుగు ఫారెస్ట్ కాలేజ్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు తీసుకెళ్లారు. కాగా, విద్యార్థులకు విప్ ఆది శ్రీనివాస్ భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆకుల లక్ష్మీనర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు ఏనుగు రమేశ్‌రెడ్డి, చేపూరి నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

పెగడపల్లి, జూన్ 24: అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఆయన కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. అలాగే, రైతు నేస్తంలో భాగంగా రైతులతో కలిసి మార్కెట్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి శని, ఆదివారాల్లో ధర్మపురిలో అందుబాటులో ఉండి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాములుగౌడ్, ఆర్డీవో మధుసూదన్, డీఆర్డీవో రఘువరన్, డీఏవో భాస్కర్, ప్రత్యేక అధికారి వేణుగోపాల్‌రావు, డీఎస్పీ రఘుచందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్ పాల్గొన్నారు.

## ఏఐబీఎస్ఎస్ మండలాధ్యక్షుడిగా రవినాయక్

మల్లాపూర్, జూన్ 24: అఖిల ఇండియా బంజార సేవా సంఘం (ఏఐబీఎస్ఎస్) మండలాధ్యక్షుడిగా గొర్రెపల్లి గ్రామానికి చెందిన బానోత్ రవి నాయక్, ప్రధాన కార్యదర్శిగా మొగిలిపేటకు చెందిన అజ్మీరా రాందాస్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా గోవింద్‌నాయక్ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కదుర్క నర్సయ్య, మాజీ ఎంపీటీసీ బిట్ల నరేశ్, నాయకులు శేఖర్, లక్ష్మణ్, భాస్కర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.


రవి నాయక్‌కు నియామక పత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్

## మున్సిపల్ కమిషనర్ల బదిలీ

కోరుట్ల, జూన్ 24: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వివిధ మున్సిపాలిటీలకు చెందిన కమిషనర్లను బదిలీ చేయడంతో పాటు, కొందరు కమిషనర్లకు పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీడీఎంఏలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న ఎం. శ్రీనివాస్‌రావును పదోన్నతిపై ధర్మపురి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. ప్రస్తుతం జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న స్పందనకు పదోన్నతి కల్పిస్తూ జగిత్యాల మున్సిపల్‌లోనే కొనసాగిస్తున్నారు. మెట్‌పల్లి కమిషనర్‌గా పని చేస్తున్న మోహన్‌ను పదోన్నతిపై ఇక్కడే కొనసాగిస్తున్నారు. కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌గా జీ రవీందర్‌ను బదిలీ చేశారు.

## విద్యార్థులకు అభినందన

జగిత్యాల టౌన్, జూన్ 24: జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్‌లో ఈ నెల 22న నిర్వహించిన జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన పొలాస అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులను మంగళవారం కళాశాల డీన్ భారతి నారాయణ్ భట్ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయికి ఎంపికైన వైష్ణవి, రిషిత, శ్రావణి, విశాల్, మౌనిక, సుప్రియా కుమారి, శ్రావణి, అభిలాష, శ్వేత, త్రివేణి, తరుణ్ ఈ నెల 28, 29వ తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ రామాంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై సమీక్ష

జగిత్యాల రూరల్, జూన్ 24: మండలంలోని సెర్ప్ కార్యాలయ ఆవరణలో మంగళవారం అన్నపూర్ణ మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విధులు, బాధ్యతలు, లావాదేవీలు, లక్ పతి దీదీ యాప్ నమోదు, లోకోస్ యాప్, పుస్తకాల నిర్వహణ, ఆడిటింగ్, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజ, ప్రధాన కార్యదర్శి గంగజల, ఏపీఎం గంగాధర్, సీసీలు గంగారాం, శ్రీనివాస్, మరియా, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాయికల్, జూన్ 24: రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి సంఘ భవనంలో మంగళవారం 67 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, 71 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన రాయికల్ పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీమా చెక్కు అందజేత

మల్యాల, జూన్ 24: మండల కేంద్రానికి చెందిన శివసాయి మహిళా సంఘం సభ్యురాలు గడ్డం రాజకుమారి అలియాస్ ఆగంతం రాజకుమారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బీమా సొమ్ము రూ. 10 లక్షలు మంజూరు కాగా, స్థానిక రైతు వేదికలో మంగళవారం బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకుమారి స్త్రీనిధి కింద రూ. 2 లక్షల రుణం తీసుకోగా, రూ. 1,89,290 మాఫీ చేయడంతో పాటు బీమా సొమ్ము సైతం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి అధికారి రాంనారాయణ, తహసీల్దార్ కోట వసంత, ఏపీఎం చిన్న రాజయ్య, ఎంపీడీవో అవునూరి స్వాతి, సీఐ నీలం రవి, ఎస్ఐ అనుమాండ్ల నరేశ్‌కుమార్, ఏవో చంద్రదీపక్, నాయకులు ముత్యాల రాంలింగారెడ్డి, దొంగ ఆనందరెడ్డి, మరాఠి గంగారెడ్డి, శంకర్, శ్రీనివాస్‌గౌడ్, ఆదిరెడ్డి, సతీశ్‌రెడ్డి, నక్క అనిల్, ప్రకాశ్‌రెడ్డి, సీసీలు గంగారాజం, వీవోలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సర్కారు

కొడిమ్యాల, జూన్ 24: పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన 22 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అప్పారావుపేటకు చెందిన పొన్నం హనుమంతు, నాచుపల్లికి చెందిన బొడ్డెల్లి నాయకయ్య ఇటీవల మృతి చెందగా రైతు బీమా కింద రూ. 5 లక్షల చొప్పున బీమా సొమ్ము మంజూరైంది. కాగా, బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే చెక్కులు అందజేశారు. అలాగే, నాచుపల్లి గ్రామంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో స్వరూప, వ్యవసాయాధికారి పర్లపల్లి జ్యోతి, సింగిల్ విండో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగరావు, బండ రవీందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు నారాయణ, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, జూన్ 24: కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం వేకువజాము నుంచే భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ ఈవో శ్రీకాంతరావు భక్తుల రద్దీని గమనిస్తూ సిబ్బందికి పలు సూచనలు జారీ చేస్తూ ప్రధాన ఆలయంలో స్వామి వారి దర్శనం సజావుగా జరిగేలా క్యూలైన్లను క్రమబద్ధీకరించారు. స్వామి వారిని సుమారు 15 వేల మంది దర్శించుకున్నారని, ఆలయానికి వివిధ సేవల టికెట్ల రూపంలో రూ. 10 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సునీల్, చంద్రశేఖర్, హరిహరనాథ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ అశోక్, రాములు, ఏఎస్ఐ శ్రీనివాస్, రమణారెడ్డి పాల్గొన్నారు.

## రైతు భరోసా ఎకరానికి రూ. 15 వేలు ఇవ్వాలి

కథలాపూర్, జూన్ 24: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా ఎకరానికి రూ. 15 వేల చొప్పున ఇవ్వాలని రైతు ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం మహేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఇప్పుడు రైతు భరోసా డబ్బులు అరకొరగా రూ. 6 వేల చొప్పున ఇచ్చిందన్నారు. సన్నవడ్లకు బోనస్ ఎప్పుడు ఇస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

పెగడపల్లి, జూన్ 24: రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సహకారంతో పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం కమిటీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మార్కెట్ యార్డులో ఉన్న బండ రాళ్లు, విద్యుత్ వైర్ల తొలగింపుతో పాటు ప్రహరీ, ప్రధాన రోడ్డు నుంచి మార్కెట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి పాలక వర్గం తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, నందగిరి విండో చైర్మన్ కర్ర భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి వరలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

కోరుట్ల, జూన్ 24: ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు అందించి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు తిరుపతి నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని నక్కలగుట్ట, గంగంపేట్ కాలనీల్లో పేదలు వేసుకున్న పూరి గుడిసెలను మంగళవారం ఆయన పార్టీ జిల్లా నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ, పట్టణంలో పేదలకు 2007లో ఇందిరమ్మ పేరు మీద భూమి, పట్టాలు ఇవ్వగా గతేడాది కురిసిన వర్షాలకు ఇంటి సామగ్రితో పత్రాలు వరదలో కొట్టుకు పోయినట్లు తెలిపారు. పత్రాలు కోల్పోయిన పేదలకు తిరిగి పట్టాలు ఇప్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి యెల్ల పోచన్న, జిల్లా నాయకులు కుంచం శంకర్, గోపి పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం

కోరుట్ల, జూన్ 24: పట్టణంలోని సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొండి నందనాల్, ప్రధాన కార్యదర్శిగా శికారి గోపీకృష్ణ, కోశాధికారులుగా జమాన్‌జ్యోతి రాజేంద్రప్రసాద్ ఎన్నికైనట్లు సంఘం సభ్యులు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని మాజీ అధ్యక్షుడు గంటేడి ప్రభాకర్, సంఘం సభ్యులు శికారి విజయ్, గంటేడి శ్రీనివాస్, జమాన్‌జ్యోతి శ్రీనివాస్, బచ్చువాల సంజీవ్, బాదం పురుషోత్తం, చావ్ల లక్ష్మీనారాయణ, కిషన్, గంగామోహన్ అభినందించారు.

## తపాలా బీమా బాండ్లు అందజేత

మల్లాపూర్, జూన్ 24: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయ ఆవరణలో పార్టీ రాష్ట్ర నేత చిట్నేని రఘు ఆధ్వర్యంలో మండలంలోని జర్నలిస్టులకు పోస్టల్ బీమా పథకం కింద సొంత ఖర్చులతో బీమా చేయించి, బాండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, బీజేవైఎం మండలాధ్యక్షుడు పందిరి నాగరాజు, ఉపాధ్యక్షుడు లవంగ శివ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రమేశ్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకుంట బంధం కాలువ పరిశీలన

కోరుట్ల రూరల్, జూన్ 24: యూసుఫ్‌నగర్ గ్రామంలోని కొత్తకుంట బంధం కాలువ, మాటు కాలువను మంగళవారం ఇరిగేషన్ ఏఈ రాజశేఖర్ రైతులతో కలిసి పరిశీలించారు. కొత్తకుంట కాలువ వద్ద షటర్ల నిర్మాణం, బంధం కాలువ వద్ద గండి పూడ్చివేత, మత్తడి మాటుకాలువనపు పరిశీలించి, మరమ్మతులకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగ్గిల్ల సురేశ్‌గౌడ్, తుక్కయ్య, రెడ్డి, సత్యనారాయణ, నర్సయ్య, నరేశ్‌కుమార్, గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్పీకి సత్కారం

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 24: జగిత్యాల అడిషనల్ ఎస్పీ భీంరావు కరీంనగర్ కమిషనరేట్‌కు బదిలీపై వెళ్తున్నారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆయనకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. అడిషనల్ ఎస్పీ భీంరావును ఎస్పీ అశోక్ కుమార్, పోలీసు అధికారులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రఘుచందర్, రాములు, ఆర్ఐలు కిరణ్‌కుమార్, వేణు, సైదులు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆరీఫ్ అలీ ఖాన్, సీఐలు కరుణాకర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## 'మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి'

గొల్లపల్లి, జూన్ 24: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో పెట్టి మాజీ ప్రజాప్రతినిధులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నదని తాజా మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల గంగారెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మండలంలోని తాజా మాజీ సర్పంచులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సీసీ రోడ్ల బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులతో బీబీరాజ్‌పల్లి మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య ఆత్మహత్య చేసుకున్నాడని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వద్ద ఉన్న పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించకుండా పంచాయతీ ఎన్నికలకు వెళ్తే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. బిల్లులు చెల్లించకపోతే ఆత్మహత్యకు సైతం తాము వెనుకాడమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జలంధర్, ఎరవేణి రమేశ్, అరిశెట్టి రవీందర్, తిరుపతి, హన్మాండ్లు, కిషన్, ఆంజనేయులు, గంగారెడ్డి, మల్లారెడ్డి, సత్తన్న, గంగాధర, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తాజా మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల గంగారెడ్డి